క్లుప్తంగా

కుంటాల ఎస్సైగా భాస్కరాచారి



కుంటాల: కుంటాల ఎస్సైగా సీహెచ్.భాస్కరాచారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రజినీకాంత్ నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ముప్కాల్ పోలీస్‌స్టేషన్ నుంచి భాస్కరాచారి బదిలీపై కుంటాల వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని నూతన ఎస్సై పేర్కొన్నారు.

నీటి ఎద్దడి నివారణపై దృష్టి

ఖానాపూర్: పట్టణంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్య నివారణకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సహకారంతో చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. బుధవారం పట్టణంలోని ఐదో వార్డు పరిధి ఇంద్రానగర్‌లో బోరు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. పరిమి సురేశ్, మేస సతీశ్, వాసే ఖాన్, కిషన్, గణేశ్, రాజేందర్, కనిశెట్టి, అభిషేక్, నవీన్, రాము, కల్యాణ్, శిరీష్, హరీశ్, రాజు, సుందర్, శంకర్, తదితరులు ఉన్నారు.

ఇంటింటా ఓటరు సర్వే నిర్వహించండి



మాట్లాడుతున్న డీటీ రవీందర్

లోకేశ్వరం: బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటరు సర్వే నిర్వహించాలని డిప్యూటీ తహసీల్దార్ రవీందర్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలోంచి తొలగించాలన్నారు. జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నరేశ్ ఉన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

ఖానాపూర్: వినాయకచవితితోపాటు దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. బుధవారం మండలంలోని ఎర్వచింతల్, కోలాంగూడ గ్రామాల్లో పర్యటించారు. సమస్యలను తెలుసుకున్నారు. కొడారి నరేశ్, భీమన్న, ఆత్రం రాజేందర్, భీమ్లానాయక్, ఫకీర్‌సింగ్, టేకం భీంరావు తదితరులున్నారు.

'గొడవలు సృష్టించుకోవద్దు'

పెంబి: కులం, మతం పేరిట గొడవలు సృష్టించుకోకుండా అందరూ కలిసి మెలిసి ఉండాలని ఎస్సై శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని మందపల్లిలో గ్రామస్తులతో మాట్లాడారు. అపరిచితులు ఫోన్‌కు పంపే లింక్‌లను ఓపెన్ చేయవద్దని పేర్కొన్నారు. సైబర్ మోసాల బారిన పడితే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచితులు కన్పిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది భీమరాజు, రాజు, గోవింద్ ఉన్నారు.

'మోసం చేస్తున్న ప్రభుత్వం'

ఖానాపూర్: రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాక్షికంగా రుణాలను మాఫీ చేస్తూ రైతులను మోసం చేస్తోందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. షరతులు విధించకుండా రైతులందరి రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాజగంగన్న, పట్టణాధ్యక్షుడు రాజు, ప్రదీప్ పాల్గొన్నారు.

'సర్వాయి'కి నివాళి



నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నేతలు

కుభీర్: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి నిర్వహించారు. గౌడసంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్న విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కుభీర్‌లో విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. బొయిడి విఠల్, బీఆర్‌ఎస్ నాయకులు పి.పీ రాజీ, గౌడ సంఘం మండలాధ్యక్షుడు కనకాగౌడ్, కిష్టాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అంజాగౌడ్, చంద్రాగౌడ్, సత్యాగౌడ్, శంకర్ ఉన్నారు.

పారిశుధ్య పనుల్లో ఎంపీవో

ఖానాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ఎక్బాల్‌పూర్‌లో పంచాయతీ సిబ్బందితో కలిసి చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు.

మళ్లీ.. అదే నిర్లక్ష్యం

- వర్షాకాలంలో హైవే నిర్వహణను పట్టించుకోని అధికారులు
- భైంసాలో వాహనదారులకు తప్పని కష్టాలు



ఆటోనగర్-బాసర కూడలి వద్ద నిలిచిన వర్షపునీరు



ఆర్టీఓ పాతచెక్‌పోస్ట్ వద్ద కుంటను తలపిస్తున్న హైవే



బస్‌డిపో వద్ద హైవేపై పారుతున్న వర్షపునీరు



చెక్‌పోస్ట్ వద్ద ఇష్టానుసారం నిలిపిన వాహనాలు

భైంసాటౌన్: పట్టణంలో 61వ నంబరు జాతీయ రహదారి నిర్వహణపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో వర్షాకాలంలో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. పాత ఆర్టీవో చెక్‌పోస్ట్ నుంచి పార్డి(బి) బైపాస్ రోడ్డు వరకు ఇరువైపులా మట్టి పేరుకుపోయింది. కొన్నిచోట్ల వర్షపునీరు నిలిచి గుంతలు ఏర్పడ్డాయి. రహదారిపై మట్టి పేరుకుపోవడంతో ద్విచక్రవాహనదారులు, పాదచారులు వెళ్తుండగా వేగంగా వచ్చే వాహనాలతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డుపై ఎంతో మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోగా.. కొందరు గాయాలపాలయ్యారు. ఇష్టానుసారం భారీవాహనాలను రోడ్డుపై నిలిపి ఉంచుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. హైవే అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. పట్టణంలో కొన్నిచోట్ల జాతీయ రహదారికి పక్కన డ్రెయినేజీ లేకపోవంతో కచ్చా డ్రెయిన్ల నుంచి మురుగునీరు రోడ్డుపై పారుతోంది.

వాహనదారుల ఆగ్రహం..

టోల్ చార్జీలు వసూలు చేస్తున్నా.. రహదారి నిర్వహణ మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా భారత్‌బంద్

- ఎస్సీలను వర్గీకరించొద్దని ర్యాలీ తీసిన నాయకులు



తానూరులో మూసి ఉన్న దుకాణాలు



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న నాయకులు



నిర్మల్‌లో బైక్ ర్యాలీ తీస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు



కుభీర్‌లో ర్యాలీ తీస్తున్న అంబేద్కర్ సంఘం నేతలు

తానూరు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బుధవారం భారత్‌బంద్‌కు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా తానూరులో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. దుకాణాలు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలను మూసి ఉంచారు. భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర నాయకులు సురేకాంత్ పవార్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల నాయకులు భీమ్‌పవార్ మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ భవన్ వద్ద వందన కార్యక్రమం నిర్వహించారు. భీమ్ ఆర్మీ అవినాష్, శివ్‌రాం, అంబదాస్ భగవాన్, సాయినాథ్, సంజయ్‌బద్రే, సునీల్, నాగోరావ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం భారత్‌బంద్‌లో భాగంగా ఖానాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షుడు బేర తిరుమలేశ్ మాట్లాడారు. ఈదుల్ల ప్రతాప్, మద్దెల రాజేశ్వర్, రాచమల్ల అశోక్, రాజేశ్వర్, శివ, మల్లేశ్, గంగేశ్వర్, తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలో దుకాణాలు, విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ మెట్టు ప్రసాద్, జిడ్డి శ్రీనివాస్, శేఖర్, గుజ్జారి ఈశ్వర్, సుంకరి శ్రీనివాస్, ముత్యం, గంగన్న, అశోక్ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలవ్యాప్తంగా భారత్‌బంద్ పాటించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు మాదరి ఆంజనేయులు, హర్ష ముత్తన్న, అశోక్, ముత్తన్న, గంగన్న, మహేందర్, చంద్రశేఖర్ బంద్‌లో పాల్గొన్నారు.

ముధోల్: భారత్‌బంద్‌లో భాగంగా ముధోల్‌లో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షుడు ప్రకాశ్, సలహాదారులు ప్రభాకర్ మాట్లాడారు. సమితి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దిగంబర్, చంద్రశేఖర్, ధర్మాజీ, రమేశ్, దండు సాయినాథ్, మాల మహానాడు సంఘాల నాయకులు, భీమ్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తలపెట్టిన బంద్ మండలంలో పాక్షికంగా ముగిసింది. మట్ట దిగంబర్, ముద్దం భోజన్న, జగదీశ్, రాజ్‌కుమార్, గంగాధర్, రవిప్రసాద్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: ఎస్సీ వర్గీకరణతో ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ అన్నారు. ఈ సందర్భంగా నిర్మల్‌లో ర్యాలీ నిర్వహించారు. వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రత్నకల్యాణికి వినతి పత్రం అందజేశారు. వెంకటస్వామి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంతం గణేశ్, నక్క రాజన్న, రాజేశ్వర్, బొడ్డు లక్ష్మణ్, జగదీశ్, భూమేశ్, సురేశ్, శ్రీను, సతీశ్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం నాయకులు దుకాణాలను మూసివేయించారు. కార్యక్రమంలో రాహుల్, సందీప్, గజ్జారాం, ధర్మకిరణ్, భీంరావ్ తదితరులు ఉన్నారు.

బాసర: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో బుధవారం మాల సంఘం మండలాధ్యక్షుడు కొఠారి భూమన్న ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. పాఠశాలలను మూసి వేయించారు.

నర్సాపూర్(జి): భారత్ బంద్‌కు నర్సాపూర్ (జి) అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కాల్వ రఘు, అశోక్, అనిల్, రఘు, సురేందర్, సుధాకర్, అశోక్, గంగాధర్ ఉన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

- డీఆర్డీవో విజయలక్ష్మి
- రూ.91,627 నగదు రికవరీ చేయాలని ఉపాధి సిబ్బందికి ఆదేశం
- ముగిసిన మూడో విడత ప్రజావేదిక



నర్సాపూర్(జి) ప్రజావేదికలో రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

నర్సాపూర్(జి): ఉపాధి పనులకు సంబంధించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయ ఆవరణలో మూడో విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.4.69 కోట్లతో చేపట్టిన పనులను ఎస్ఆర్పీలు సురేందర్, భగవాన్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందాలు ఐదు రోజులుగా పరిశీలించి తుది నివేదికను డీఆర్డీవో ముందు ఉంచారు. రికార్డులను పరిశీలించిన డీఆర్డీవో రూ.91,637 రికవరీ చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. రూ.1.84 కోట్ల పనులకు సంబంధించిన రికార్డులను పంచాయతీరాజ్ శాఖ తనిఖీ బృందానికి అందజేయలేదన్నారు. అనంతరం డీఆర్డీవో మాట్లాడుతూ... నర్సరీలలో ఉపయోగకరమైన మొక్కలు పెంచాలన్నారు. పని చేసే చోట మెటీరియల్ వర్క్ బోర్డులు ఏర్పాటుతోపాటు చెరువులలో పూడికతీత పనులకు నీటిపారుదల శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలని సూచించారు. ఉపాధిలో కడెం మండలాన్ని ఆదర్శంగా తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు పుష్పలత, వనజ, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, అంబుడ్స్‌మన్ నవీన్, స్టేట్ లెవెల్ ఏపీఎం అంజాగౌడ్, ప్రోగ్రాం మేనేజర్ అశోక్, ఇన్‌చార్జి ఏపీవో జగన్నాథ్, రిటైర్డ్ ఏపీవో సుగుణ, టీఏలు రవీందర్, సతీశ్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, బీఆర్పీలు పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కడెం: రైతులకు షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

లక్ష్మణచాంద: జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం ఉదయం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొరిపెల్లి క్రిష్టారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యకర్తలు, రైతులు పాల్గొనాలని కోరారు.

'ధర్నాను విజయవంతం చేయండి'



మాట్లాడుతున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 22న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ భవన్ వద్ద బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా.. ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. చేయూత పథకం పెన్షన్లు, రేషన్ కార్డులు, పోడు భూముల సమస్య, రైతు రుణమాఫీ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. రుణమాఫీ కానీ రైతులు రోడ్లెక్కి ఆందోళన చేస్తే వారిపై కేసులు నమోదు చేయడం సరికాదని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి నంది రామయ్య, ఎం.బక్కన్న, ఎస్.గంగన్న, ఎండీ గఫూర్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 22న హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్.గంగన్న విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పేర్కొన్నారు.

జ్వరపీడితుల గుర్తింపు సర్వే



మామడలో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

మామడ: మండలంలోని పొన్కల్, కొరిటికల్, మామడ గ్రామాల్లో బుధవారం వైద్యసిబ్బంది ఇంటింటా జ్వరపీడితుల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా కుటుంబసభ్యుల వివరాల నమోదు, జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యం అందించారు. దోమల నివారణకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ నరేందర్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాల ఎన్నిక

ఖానాపూర్: పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం అడహక్ కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బ్రాహ్మణ సంక్షేమ సంఘ భవనంలో జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా గుడిమందుల శ్రీహరి, గౌరవ అధ్యక్షుడిగా నిమ్మగడ్డ రవీందర్, ఉపాధ్యక్షుడిగా ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా ధాత్రుక రాము, సంయుక్త కార్యదర్శిగా కోమటిపల్లి రవికిరణ్, కోశాధికారిగా అబ్దుల్ కలీం, సహ కోశాధికారిగా సూదం మల్లేశ్, ముఖ్య సలహాదారులుగా డి.శ్రీకాంత్, మద్దెల రాజేశ్వర్ ఎన్నికయ్యారు.

తిమ్మాపూర్ పద్మశాలి సంఘం..

ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల రమణయ్య, ఉపాధ్యక్షుడిగా బింగి అనిల్, కోశాధికారిగా రాం భీమేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా చిన్న భీమయ్య, సలహాదారులుగా బండారి భీమన్న, రాజమొగిలి, నర్సయ్య, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం తాజా మాజీ అధ్యక్షుడు అంకం రాజేందర్ నూతన కమిటీకి బాధ్యతలు అప్పగించారు.

సంక్షిప్త వార్తలు

భద్రమారుతి ఆలయంలో పూజలు

బాసర: మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఉన్న భద్రమారుతి ఆలయాన్ని మండలంలోని భక్తులు దర్శించుకున్నారు. కోరికలు తీర్చే భద్ర హనుమాన్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

మొక్కలకు రాఖీలు కట్టిన విద్యార్థులు

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు మొక్కలకు రాఖీలు కట్టారు. ఎన్‌జీసీ ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన పర్యావరణ హిత రాఖీలను చెట్లకు కట్టారు. ప్రధానోపాధ్యాయుడు మోహన్, ఎన్‌జీసీ ఇన్‌చార్జి గంగాసురేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించిన ఏఈవోలు

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం రైతుల నుంచి రుణమాఫీ ఫిర్యాదు దరఖాస్తులను ఏఓ రాంచందర్‌నాయక్ ఆధ్వర్యంలో ఏఈఓలు గణేశ్, భాగ్యలక్ష్మి, రమ్య స్వీకరించారు. ఆధార్‌లో తప్పుగా పేర్లతోపాటు ఇతర దరఖాస్తులను స్వీకరించారు.

చెక్కు అందజేత

భైంసారూరల్: మండలంలోని మహాగాం గ్రామానికి చెందిన నాగన్న కుటుంబానికి బుధవారం రూ.10లక్షల చెక్కును టీజీబీ మేనేజర్ అభిలాశ్ అందించారు. నాగన్న ఇటీవల ప్రమాదంలో మృతి చెందగా అతడికి టీజీబీలో ఖాతా ఉండగా బీమా తీసుకున్నాడు. నామినీ అయిన అతడి భార్య లలితకు చెక్కు అందించారు. సిబ్బంది గంగాప్రసాద్, దత్తురాథోడ్, తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించండి

భైంసారూరల్: ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ఈ రోజుల్లో గొప్ప సంపదగా భావించాలని ఆరోగ్య భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. ముష్కం రామకృష్ణాగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మాటేగాం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెరటి తోటను పెంచుతూ సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను తినాలన్నారు. అనంతరం గ్రామస్తులతో కొరడి గణపతి ఆలయంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్‌రెడ్డి, ముజ్గె రవి, శ్రీనివాస్, అబ్బారావు, వీడీసీ అధ్యక్షుడు రాజేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, సంతోశ్‌గౌడ్, గురుకృప ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్జలమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ పేర్కొన్నారు. బుధవారం కుంటాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్జలమ్మ ఆలయ ఆవరణలో రీడింగ్ రూమ్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఎస్డీఎఫ్ నిధులు రూ.5 లక్షలను మంజూరు చేసిందని వెల్లడించారు. కుంటాల హైస్కూల్ నుంచి గజ్జలమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఈజీఎస్ కింద రూ.25 లక్షల మంజూరుకు అనుమతులు వచ్చాయని వెల్ల డించారు. నిధులు మంజూరు చేయించిన మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్ ఏఈ క్రాంతి, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్, గజ్జారాం, చిన్నన్న, మహేశ్వర్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా సుదర్శన్

కడెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.సుదర్శన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు బదిలీపై వెళ్లగా.. దిలావర్‌పూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్‌కు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించారు. అనంతరం సిబ్బంది సుదర్శన్‌ను సన్మానించారు.

అధ్వానంగా పారిశుధ్యం

జిల్లా కేంద్రంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బురద, చెత్తాచెదారంతో నిండి ప్రధాన రోడ్లు మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. గల్లీల్లోని పరిసరాలూ కంపు కొడుతున్నాయి. ఫుట్‌పాత్‌లపై తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్స్ నుంచి దుర్గంధం వెదజల్లుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్



కూరగాయల మార్కెట్ ప్రధాన గేటు ఎదుట తెరుచుకొని ఉన్న మ్యాన్‌హోల్



జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఫుట్‌పాత్ దుస్థితి



ఆర్టీసీ డిపో ముందు బురద రోడ్డు



ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట..

'జీరో బిల్లులు వచ్చేలా చూడాలి'

కుంటాల: గృహజ్యోతి పథకం సామాన్యులకు చీకటి జ్యోతిగా మారిందని బీజేపీ మండల కార్యదర్శి సాయి సూర్యవంశీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెంచికల్‌పాడ్‌లో ఆ పార్టీ నాయకులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలతో నెలకు రూ.2,500 నుంచి రూ.3వేల వరకు బిల్లులు రావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అర్హులకు జీరో బిల్లులు వచ్చేలా చూడాలన్నారు. వంశీ, పవన్, ప్రసాద్, రాకేశ్ తదితరులు ఉన్నారు.